ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణం

దండేపల్లి, నవంబర్ 1 : ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పేర్కొన్నారు. దండేపల్లి మండలం ముత్యంపేట, గూడెం, చింతపెల్లి, నెల్కి వెంకటాపూర్, నర్సాపూర్ గ్రామాల్లో రూ.5.80 కోట్లతో చేపట్టనున్న రహదారుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేంచంద్, వైస్ చైర్మన్ అరీఫ్, మాజీ ఎంపీపీలు గడ్డం శ్రీనివాస్, జాబు కాంతారావు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అక్కల వెంకటేశ్వర్లు, కంది సతీశ్‌కుమార్, జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, నవంబర్ 1 : లక్షెట్టిపేట మండలం కొత్తూర్, తిమ్మాపూర్, కొమ్ముగూడెం, దొడేపల్లి, చెల్లంపేట గ్రామాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లక్షెట్టిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ దవాఖాన భవనంతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాల పనులను పరిశీలించారు. పార్టీ మండలాధ్యక్షుడు పింగిళి రమేశ్, ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, పెట్టెం శ్రీనివాస్, షాహెద్‌అలీ, చిన్న రమేశ్, గుత్తికొండ శ్రీధర్, తోట రమేశ్, కారుకూరి సత్తయ్య, మడిపల్లి స్వామి, చారి, బోడ రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ దవాఖాన, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం నిర్మిస్తున్న భవనాన్ని బీసీ వసతి గృహానికి కేటాయిస్తామని, త్వరలోనే అన్ని హంగులతో విద్యార్థులకు సకల సౌకర్యాలు ఉండేలా చేస్తామన్నారు. జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, పార్టీ పట్టణాధ్యక్షుడు అరీఫ్, దవాఖాన సూపరింటెండెంట్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై, ఇందిరాగాంధీ చిత్రపఠానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

హాజీపూర్, నవంబర్ 1 : మండలంలో వంతెనల నిర్మాణానికి కలెక్టర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ముల్కల్లలో ఎన్‌హెచ్-63 నుంచి ర్యాలీ ప్రాజెక్టు వరకు వాగొడ్డుపల్లి మీదుగా రూ.2కోట్ల సీఆర్ఆర్ 2024-25 నిధులతో లో-లెవల్ వంతెన, దొనబండలో ఆర్‌అండ్‌బీ రోడ్ నుంచి పెద్దంపేట రహదారిపై 2.25 కిలోమీటర్ల మేర రూ.1.60 కోట్ల సీఆర్ఆర్ నిధులతో హై-లెవల్ వంతెన, బుద్దిపల్లి గ్రామం దొనబండ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పెద్దంపేట రహదారిపై 4.70 కిలో మీటర్లు రూ.75 లక్షల సీఆర్ఆర్ నిధులతో హై-లెవల్ వెంతెన పనులకు శంకుస్థాపన చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

మంచిర్యాల తహసీల్ కార్యాలయంలో 18 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. నాయకులు చిట్ల సత్యనారాయణ, నల్ల శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సంజీవ్, తూముల నరేశ్, బొలిశెట్టి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్, నవంబర్ 1 : మంచిర్యాల ప్రభుత్వ దవాఖానను సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం సూపరింటెండెంట్, ఆర్ఎంవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సూపరింటెండెంట్ హరీశ్ చంద్రారెడ్డి, ఆర్ఎంవో శ్రీమన్నారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రావుల ఉప్పలయ్య, వైద్యులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ

సిర్పూర్(యు), నవంబర్ 31 : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో గురువారం పోలీసులు, యువకులు, గ్రామస్తులు కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, గ్రామ పటేలు మోతీరాం, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, కారోబారి సంజీవ్, జిల్లపల్లి ఆశీష్, అబ్దుల్, ఆడే వెంకటేశ్ పాల్గొన్నారు.

హాజీపూర్, నవంబర్ 1 : గుడిపేట ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల, కళాశాలల జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

బెజ్జూర్, నవంబర్ 1 : బెజ్జూర్ కేజీబీవీలో నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఏఈవో సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వీపర్, వెట్ స్వీపర్‌గా ఖాళీగా ఉన్నాయని, 7వ తరగతి పాస్ అయిన మహిళలు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు, 7వ తరగతి మెమో, బోనఫైడ్, ఆధార్ కార్డు కేజీబీవీ ఎస్‌వో అరుణకు అందించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, **KANDAKATLA SANTHOSH KUMAR,** S/ O. KANDAKATLA RAMULU (Old Name) Residing at H.No. 14-126/6-2/A/1, Green City, Near Carmel High School, Mandal & Dist Mancherial, Pin: 504208, Telangana State,.here by declare that I have changed my name as **KANDIKATLA SANTHOSH KUMAR** (As Per Aadhar Card) S/o. **KANDIKATLA RAMULU.**

CHANGE OF NAME

I RUQIYA BEGUM (Old name) D/O SYED AIJAZ. IS here by declare that Change My Name As **SYEDA RUQIA (NEW NAME) W/o ZAFAR ULLAH KHAN** R/o H.No: 2-4-127,Kolipura Adilabad Town,Dist :Adilabad.T.G.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

మందమర్రి : మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ దీపాలు వెలిగించిన కమిషనర్, సిబ్బంది

తాండూర్ : కుటుంబ సమేతంగా దీపాలు వెలిగిస్తున్న బుగ్గ రాజేశ్వరస్వామి అన్నదాన ట్రస్ట్ చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి

కోటపల్లి కేజీబీవీలో దీపాలు వెలిగిస్తున్న విద్యార్థినులు

ఘనంగా దీపావళి వేడుకలు

మంచిర్యాల అర్బన్/మంచిర్యాల టౌన్/లక్షెట్టిపేట/బెల్లంపల్లి/చెన్నూర్ టౌన్/మందమర్రి/వాంకిడి/కోటపల్లి/తాండూర్/దండేపల్లి/హాజీపూర్/బెజ్జూర్/కౌటాల/కన్నెపల్లి/రెబ్బెన/వేమనపల్లి, నవంబర్ 1 : మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజలు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాలను అందంగా అలంకరించారు. లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు దీపాలు వెలిగించారు. అనంతరం చిన్నా, పెద్దా తేడా లేకుండా పటాకులు కాల్చి, సంతోషంగా గడిపారు. శుక్రవారం ఇళ్లలో కేదారేశ్వర స్వామికి నోములు, వ్రతాలు ఆచరించారు. బంధువులను ఇంటికి పిలిచి భోజనాలను పెట్టారు. ఇళ్లలో ప్రత్యేకంగా బొమ్మరిల్లు ఏర్పాటు చేసి రంగురంగుల బొమ్మల కొలువు నిర్వహించారు. గురువారం సాయంత్రం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు.. తనయుడు, బీఆర్ఎస్ యూత్ నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, గాదె సత్యం, అంకం నరేశ్, మొగిలి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, గట్టయ్య, పడాల రవీందర్, పల్లపు రాజు, తాజుద్దీన్, శంకర్, తదితరులతో కలిసి వ్యాపారస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగామార్కెట్‌రోడ్, ఆర్‌పీ రోడ్, మెయిన్‌రోడ్, స్టేషన్‌రోడ్, గంగారెడ్డిరోడ్‌లో తిరుగుతూ, వ్యాపారులను కలిశారు.

లక్షెట్టిపేట : వ్యాపారులకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

అలాగే లక్షెట్టిపేట పట్టణంలో వ్యాపారులకు దివాకర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండలాధ్యక్షుడు చుంచు చిన్నయ్య, డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, ఓరుగంటి శ్రీకాంత్, మెట్టు కళ్యాణిరాజు, నాయకులు అంకతి గంగాధర్, పెట్టెం తిరుపతి, కాసు సురేశ్, రాజిరెడ్డి, రాందేని తిరుపతి, మహేందర్‌రెడ్డి, మోటపల్కుల శ్రీనివాస్, చాంద్, షాబొద్దీన్, అన్వర్, ఇంతియాజ్, సనిగరపు వెంకటేశ్, ఎల్తపు సుధాకర్, కాండ్రపు శంకరయ్య ఉన్నారు. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నివాసంలో కుటుంబసమేతంగా పటాకులు కాల్చారు. నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వినోద్.. తన కూతురు వర్షతో కలిసి పటాకులు కాల్చారు. తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. చెన్నూర్ పట్టణంలోని శివాలయంలో శుక్రవారం ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు స్వరార్చన నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో జక్కెపల్లి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఉదయం కాకడహారతి నిర్వహించడం, దీపావళి రోజు మధ్యాహ్నం స్వరార్చన చేయడం ఆనవాయితీగా వస్తున్నది. హిందుస్థానీ, కర్ణాటక శాస్త్రీయ సంగీతంతో పాటలు పాడగా, పెద్ద సంఖ్యలో సంగీత ప్రియులు వచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కెపల్లి హిమాకర్ శర్మ, ముక్తేశ్వర్, నాగేశ్వర్ రావు, రేగళ్ల భూషణ్ శర్మ, శ్రీరాంభట్ల రాజేందర్, సురేశ్, కొమ్మెర శ్రీమూర్తి తదితరులు పాల్గొన్నారు. మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది దీపాలు వెలిగించి, స్వచ్ఛ దీపావళి వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలోని మార్కెట్, పాతబస్టాండ్, యాపల్, పాలచెట్టు ఏరియాల్లో వ్యాపారులు తమ దుకాణాలను ప్రత్యేకంగా అలంకరించారు. వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో దీప్ దాన్ ఉత్స నిర్వహించారు. బుద్ధుడి ప్రతిమ ఎదుట దీపాలను వెలిగించారు. ముఖ్యఅతిథిగా భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షుడు మహా ప్రబ్ అశోక్ మహుల్కార్ హాజరయ్యారు. మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, బౌద్ధ సంఘం అధ్యక్షుడు విలాస్ కొబ్రాగడే, మహాత్మా రాజేంద్ర ప్రసాద్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షుడు దుర్గం హంస రాజ్, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షుడు కొయ్యల మహేశ్, నాయకులు సందీప్, ప్రతాప్, అరుణ్ కుమార్, రోషన్, రమేశ్, సంజీవ్, జైపాల్, విద్యాసాగర్, రామబాయి, మహిళ మండలి సభ్యులు కమలాబాయి, మహిళలు పాల్గొన్నారు. కోటపల్లి కేజీబీవీలో ప్రత్యేకాధికారి హరిత, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో దీపాలు వెలిగించి వేడుకలను నిర్వహించారు. అలాగే తాండూర్, దండేపల్లి, హాజీపూర్, బెజ్జూర్, కౌటాల, కన్నెపల్లి, దహెగాం, రెబ్బెన, వేమనపల్లి మండలాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

దండారీ సంబురాలు

కెరమెరి, నవంబర్ 1 : మండలంలో దండారీ సంబురాలు జోరందుకున్నాయి. భోగి పండుగతో ఉత్సవాలు ప్రారంభమవగా, ఆట పాటలతో ఆదివాసీ గూడేలు సందడిగా మారాయి. డప్పు చప్పుళ్లు, గజ్జెల మోతలతో దండారీ ప్రాంగణాలు మార్మోగుతున్నాయి. ఒక గ్రామానికి చెందిన దండారీ బృందం మరో గ్రామానికి అతిథులుగా వస్తూ నూతన ఉత్తేజంతో నృత్యాలు చేస్తూ, నాటికలు ప్రదర్శనతో పాటు, గోండి పాటలతో హోరెత్తిస్తున్నారు. గురువారం సాకడ గ్రామానికి చెందిన దండారీ గోండ్ ఝరి గ్రామానికి అతిథులుగా వచ్చారు. వాంకిడి మండలం చౌపన్‌గూడ గ్రామానికి చెందిన దండారీ శుక్రవారం కొలాం ఝరిలో కోలాట నృత్యాలు చేయగా, గోండ్ ఝరికి చెందిన మహిళా బృందం మోడీ గ్రామాలకు అతిథులుగా వచ్చి, రేలా పాటలపై సంప్రదాయరీతుల్లో నృత్యాలు చేశారు. అతిథులకు ఘన స్వాగతం పలికి, మర్యాదలతో విందులు ఏర్పాటు చేసి వీడ్కోలు పలికారు.

ఆడిపాడిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

సిర్పూర్(యూ), నవంబర్ 1 : సిర్పూర్(యూ) మండలం పిట్టగూడలో నిర్వహిస్తున్న దండారీ సంబురాల్లో గుస్సాడీలు, ఆడబిడ్డలతో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆడిపాడారు. సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. సమాజంలో ఆదివాసి సాంప్రదాయాలకు ప్రత్యేక స్థానం ఉండన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొడసం ధర్మారావ్, గ్రామ పటేల్ జంగు, మహగాం రాయిసెంటర్ సార్మేడి ఆత్రం ఆనంద్‌రావ్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు జంగు, ఆదివాసీ నాయకులు కుడ్మెత విశ్వనాథ్, ఆర్కనాగోరావ్, తొడసం శ్రీనివాస్, మర్సుకోల సరస్వతి, అర్క రత్నమాల తదితరులున్నారు.

కెరమెరి : డప్పు వాయిద్యాలపై నృత్యం చేస్తున్న గుస్సాడీలు

కాకో ఆలయంలో ముగిసిన ఉత్సవాలు

దండేపల్లి, నవంబర్ 1 : దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరాన గల పద్మల్‌పురి కాకో ఆలయంలో దండారీ ఉత్సవాలు దీపావళి పండుగతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆదివాసులు అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అలాగే భక్తులు గుస్సాడీ నృత్యాలు తిలకించారు. మహిళల రేలా రేలా నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కొలబోడి కార్యక్రమంతో దండారీ ఉత్సవాలను ముగించారు.

సమర్థవంతంగా నిర్వహించాలి

- **కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 1 : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై ప్రభుత్వం చేపట్టే సమగ్ర కుటుంబ సర్వేను కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి సమర్థవంతంగా నిర్వహించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు సూచించారు. ఆసిఫాబాద్ మండలం అడ గ్రామపంచాయతీ, ఆసిఫాబాద్ పట్టణంలోని బజార్ వాడి ఏరియాలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియ తీరును పరిశీలించారు. జిల్లాలోని జీపీలు, మున్సిపాలిటీల్లో సర్వే కోసం ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లను నియమించామని, ప్రతి ఎన్యుమరేటర్ ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్‌లో అన్ని కుటుంబాలను తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, నవంబర్ 1 : కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా పూర్తి వివరాలను సేకరించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. కెరమెరిలో కుటుంబాలను గుర్తిస్తూ ఏర్పాటు చేసిన స్టిక్కర్ అంటించే పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ అమ్జద్‌పాషా, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి(జన్నారం), నవంబర్ 1 : కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల డీఆర్డీవో కిషన్ అన్నారు. జన్నారం మండలం పొనకల్ పంచాయతీలోని గాంధీనగర్‌లో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రతి ఎన్యూమరేటర్‌కు 150 కుటుంబాలు సర్వే చేసేలా ప్రణాళికలు తయారు చేసినట్లు చెప్పారు. రోజువారీ నివేదికలను సమర్పించాలన్నారు. మండల కేంద్రంలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ మోహన్‌రెడ్డి, ఏపీవో, ఏపీఎం పాల్గొన్నారు.

కాసిపేట, నవంబర్ 1 : కాసిపేట మండలంలో సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు ప్రారంభించారు. ముందుగా పరిషత్ కార్యాలయంలో ఎన్యుమరేటర్లకు హౌస్ హోల్డ్ స్టిక్కర్స్, ఇంటి జాబితా పత్రాలను అందించారు. ఈ మేరకు ఎన్యుమరేటర్లు గ్రామాల్లో వివరాలతో కూడిన స్టిక్కర్లను ఇళ్లలో అంటించారు. స్పెషల్ ఆఫీసర్ గంగారాం, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో షేక్ సఫ్దర్ అలీ, సూపరింటెండెంట్ లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భీమారం, నవంబర్ 1 : సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా పంచాయతీ కార్యదర్శి కృష్ణ మూర్తి ఇంటింటా డోర్ స్టిక్కర్లను అతికించారు. ఇండ్ల జాబితాను కచ్చితంగా కనుగొనేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.

రెబ్బెన, నవంబర్ 1 : రెబ్బెన మండల కేంద్రంలో సర్వే వివరాల సేకరణను తహసీల్దార్ రామ్మోహన్‌రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్(టీ), నవంబర్ 1 : లోనవెల్లి, పారిగాం గ్రామాల్లో సర్వేను తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. రెండు మూడు రోజుల్లో ఇండ్ల జాబితాను సిద్ధం చేసి, 6వ తేదీ నుంచి కుల గణనను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట ఎన్యూమరేటర్లు నగేశ్, గౌతమ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

మంచిర్యాలటౌన్, నవంబర్ 1 : సోషియో ఎకనామిక్ సర్వేను ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఏ మారుతీ ప్రసాద్ సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలోని ఐకేపీ హాలులో శుక్రవారం ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంచిర్యాలలో 226 మంది ఎన్యుమరేటర్లు, 23 మంది సూపర్‌వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఒక్కో ఎన్యుమరేటర్ 150 కుటుంబాలను సర్వేచేయాల్సి ఉంటుందన్నారు. కేవలం మూడు రోజుల్లో(1నుంచి 3వ తేదీ)నే సర్వే పూర్తిచేసి, అప్పగించాలని తెలిపారు. ఇంటింటా తిరుగుతూ కుటుంబాలను గుర్తించి, ఆ ఇంటికి ఒక నంబరును కేటాయించాల్సి ఉంటుందన్నారు. ఒక ఇంటికి వెళ్లినపుడు ఆ ఇంట్లో ఇంటి పెద్ద ఇచ్చే సమాచారం మేరకు అక్కడ ఎన్నిక కుటుంబాలు ఉంటున్నాయో తెలుసుకోవాలని సూచించారు. కుటుంబాలను గుర్తించిన అనంతరం పూర్తిస్థాయి సర్వేను 6 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అటవీ శాఖ అధికారులపై ఫిర్యాదు

కాగజ్‌నగర్, నవంబర్ 1 : సిర్పూర్ (టీ) మండలంలోని రైతులపై అటవీ శాఖ అధికారులు థర్డ్ డిగ్రీ ఉపయోగించి, చిత్రహింసలకు గురి చేశారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ అరణ్య భవనంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఆర్ఎం డోబ్రియాల్‌కు శుక్రవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు ఫిర్యాదు చేశారు. సిర్పూర్ రేంజ్ అధికారి, రెబ్బెన మండలానికి చెందిన ఇద్దరు సెక్షన్ అధికారులు ఏడుగురు రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురి చేశారని పేర్కొన్నారు. వెంటనే సిర్పూర్ (టి) రేంజర్ అధికారి, సెక్షన్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సోమవారం నియోజకవర్గం కేంద్రంలో రైతులతో కలిసి నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. స్పందించిన పీసీసీఎఫ్ వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

బీసీలకు ప్రాధాన్యమివ్వాలి

మంచిర్యాల(ఏసీసీ), నవంబర్ 1 : న్యాయ వ్యవస్థలో బీసీలకు ప్రాధాన్యమివ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంచిర్యాలలో శుక్రవారం ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉంటే న్యాయ వ్యవస్థలో 2 శాతం మాత్రమే ఉన్నట్లు తెలలిపారు. 2018 నుంచి 604 మందిని హైకోర్టుల్లో న్యాయమూర్తులుగా నియమిస్తే అందులో 458 మంది అగ్రకులాల వారే ఉన్నారని, బీసీలు కేవలం 72 మంది మాత్రమే ఉన్నారన్నారు. సుప్రీం కోర్టులో మొత్తం 32 మంది జడ్జీలు ఉంటే బీసీలు 16 మంది ఉండాల్సిన స్థానంలో ఒక్కరు మాత్రమే ఉన్నట్లు తెలిపారు. నాయకులు భీమ్‌సేన్, సతీశ్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

తాండూర్, నవంబర్ 1 : పోలీసు అమరవీరుల స్మారకోత్సవాల్లో భాగంగా గురువారం తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధి ఐబీ కేంద్రంలోని అండర్ బ్రిడ్జి ప్రాంగణంలో పోలీసు కళాజాత బృందం సభ్యులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం చేపట్టారు. ఎస్ఐ డీ కిరణ్‌కుమార్ అమరవీరుల త్యాగాలు, సేవలను స్మరించుకుంటూ సైబర్ నేరాలు, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాజాత బృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమిస్తాం

వివరాలు వెల్లడిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

బెల్లంపల్లి/రెబ్బెన, నవంబర్ 1 : బెల్లంపల్లి ఏరియాకు సింగరేణి సంస్థ ఇచ్చిన లక్ష్యాలను అధిగమిస్తామని జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. గోలేటి జీఎం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అక్టోబర్‌కు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు వెల్లడించారు. 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 79 శాతంతో 1.89 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. అలాగే 34.38 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించినట్లు, 34.38 లక్షల ర్యాకుల బొగ్గు రవాణా చేసినట్లు పేర్కొన్నారు. గోలేటీ, మాదారం ఓసీ ప్రాజెక్ట్‌లలో ముందుగా గోలేటీ ఓసీకి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. మాదారం ఓసీకి ఎన్‌వోసీ కోసం కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. బెల్లంపల్లి ఏరియా డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం కృషి

రెబ్బెన, నవంబర్ 1 : తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణి కార్మికులకు చేసినట్లుగానే కాంట్రాక్టు కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తుందని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి స్పష్టం చేశారు. బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావుతో ఏరియా కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు ఓదెలు అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డిని కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకాలు, వేతనాల పెంపు లాంటి హక్కులు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

సమస్యలు పరిష్కరించాలి